# నూరిపోసే మందు కాదు

నూరిపోసే మందు కాదు
నూరువరహాలిస్తె రాదు
కరుణాగురుని కరుణచేతను
చాడియలో కడతేరెమందు ||నూ||

కనలేరు, కొనలేరు, తినలెరు
యీ మందుకనుగొని తిన్నవారికి
ఘడియలో కడతేరెమందు ||నూ||

అక్కలూ చెల్లెండ్రు గురువును
అందరూ భావించు
మందు పెక్కుగలరు
తిన్నవారికి తక్కువేమి
లేదు మందు ||నూ||

జ్ఞాన ముక్తి విరాగములను
పానము సరియించుమందు
తాను నేనని వాదభేదము
కలడం బందించెమందు ||నూ||

ఎరుక మరపు లేణిపక్షము
ఎప్పుడుం సదికేళిమందు
తిరిగి జనన మరణ మనియేటి
తరనము తపించుమందు ||నూ||

అందుయిందు సందులేకను
అందమయినది ఈ మందు
నంద శైలాద్రి నివాసుని
నమ్మితే కడతేరుమందు ||నూ||